DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, సెప్టెంబర్ 9, 2025

# జూబ్లీహిల్స్ గెలుపే లక్ష్యం



- బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి!
- ప్రతి బూత్ లోనూ గెలుపు కోసం కృషి చేయాలి – ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ప్రజల మదిలో నిలిచిపోయేలా కేసీఆర్ పాలనలోని అభివృద్ధి గుర్తు చేయాలి
- అబద్ధాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ – ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పండుగల ప్రోత్సాహకాలు దేశంలో ఎక్కడా లేని పథకాలు

6



# నిండు గోదావరిలో అవినీతి దందు


- పడవెక్కి మరి ఇసుక రీచ్ ల సర్వేలు
- ఇసుక మాఫియా తో చట్టా పట్టాల్
- అక్రమార్కుల బరితెగింపు చర్యలు
- అడ్డగోలు వ్యవహారానికి అధికారులు చేదోడువాదోడు
- వర్షాకాలంలో హడావుడి సర్వేలేంటి

3

ములుగు జిల్లాలో ఇసుక మాఫియా ఏకచత్రాధిపత్యం సాగుతోంది. అవినీతి అధికారులను తమ చెప్పు చేతల్లో పెట్టుకుని అడ్డదారుల్లో ఇసుక రీచ్ లను కైవసం చేసుకునేందుకు వారు చేస్తున్న బరితెగింపు చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. పాలన వైఫల్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన ములుగు జిల్లాలో ఇసుక బకాసురుల పెత్తనం వెనక అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత మద్దతు ఉండడంతో ఇక్కడ మాఫియా ఇష్టా రాజంగానే అన్ని సాగిపోతున్నాయి. అక్రమార్కుల దొడ్డిదారి వ్యవహారాలకు అవినీతి అధికారులు సైతం తోడు కావడంతో ఏజెన్సీలో మాఫియా దందా అడ్డు అదుపు లేకుండా సాగిపోతుంది

-డిడి 9 వార్త, ములుగు






# హైడ్రా ఉందిగా.. ధైర్యం నిండుగా

పార్కులు, రహదారులు, చెరువులు.. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జా విషయంలో ఫిర్యాదు చేయడానికి సామాన్యులు కూడా వెనుకాడడంలేదు. అర్థబలం, రాజకీయ అండదండలున్న వారని మనకెందుకు అనుకోవడంలేదు. పార్కులు కబ్జా అవుతున్నా.., తామెళ్లేందుకు వీలు లేకుండా రహదారులు ఆక్రమణలకు గురౌతున్నా ఊరుకోవడం లేదు. హైడ్రా ఇస్తున్న భరోసాతో ప్రజావాణి వేదికగా హైదరాబాద్ ప్రజానీకం ఫిర్యాదుల పరంపర కొనసాగిస్తున్నారు. ప్రజా ఫిర్యాదుల వ్యవహారంలో హైడ్రా యాక్షన్ చూస్తున్న జనం అక్రమాలకు వ్యతిరేకంగా గళం ఎత్తుతున్నారు.

-హైదరాబాద్, డిడి 9 వార్త

## కొనసాగుతున్న ఫిర్యాదుల పరంపర

- అర్థ బలం అంగ బలం లెక్క లెక్కచేయకుండా
- ఫిర్యాదుల విషయంలో తగ్గేదే లేదంటున్న జనం
- కబ్జాలపై కంప్లైంట్ల వెల్లువ
- ప్రజావాణి ద్వారా జన చైతన్యం
- అక్రమాలపై గొంతెత్తుతున్న ప్రజానీకం

2






6

# కవితపై అవాకులు ఆపకపోతే భౌతిక దాడులు తప్పవు

- జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

# హైడ్రా ఉందిగా... ధైర్యం నిండుగా..

- కొనసాగుతున్న ఫిర్యాదుల పరంపర
- అర్ధ బలం అంగ బలం లెక్క లెక్కచేయకుండా
- ఫిర్యాదుల విషయంలో తగ్గేదే లేదంటున్న జనం
- కబ్జాలపై కంప్లైంట్ల వెల్లువ
- ప్రజావాణి ద్వారా జన చైతన్యం
- అక్రమాలపై గొంతెత్తుతున్న ప్రజానీకం

**హైదరాబాద్, డిడి 9 వార్త :** సోమవారం హైడ్రా ప్రజావాణిలో ప్రజా ఫిర్యాదులు హోరెత్తాయి. పార్కు స్థలాన్ని ఇష్టానుసారం వినియోగిస్తున్నారని.. చెరువుల్లోకి మురుగు నీరు చేరడంతో తమ నివాసాలు ముంపునకు గురౌతున్నాయని జనం గగ్గోలు పెట్టారు. రహదారులు, పార్కులు కబ్జా కాకుండా చూడాలని పలువురు హైడ్రా అధికలకు విజ్ఞప్తి చేశారు నాలాలపై అక్రమ కట్టడాలున్నాయని.. విద్యుత్ హై టెన్షన్ వైర్ల కింద కూడా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు తమ ఇంటికి వెళ్లేదారి బంద్ చేశారని రోడ్డును ఆక్రమించేశారనే ఫిర్యాదులు కోకొల్లలు వచ్చాయి పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కళ్ల ముందే కబ్జాలకు గురి అవుతున్నాయని వాపోయారు. ఇలా వచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే గతంలో ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో గూగుల్, శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా వివరించి.. సంబంధిత అధికారులకు ఆ సమస్యల పరిష్కార బాధ్యతలను అప్పగించారు.







- టాన్‌చెరులోని ఏపీఆర్ ప్రవీణ్ లగ్జారియాలోని పార్కు స్థలంలో రాత్రికి రాత్రి గుడి కట్టేస్తున్నారంటూ అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇదేమని అడిగితే దాడికి దిగారని వాపోయారు. దాదాపు 39 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లే ఔట్‌లో 500ల వరకూ విల్లాలుండగా.. ఇందులోని పార్కుకు కేటాయించిన స్థలంలో గుడి కడుతున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.
- కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలోని చిన్న బంధం చెరువును ఇరువైపుల నుంచి కబ్జాలు చేసేస్తున్నారని.. చెరువులోని నీళ్లన్నీ కిందకు వదిలేస్తున్నారని గాజులరామారం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదుచేశారు. చెరువు వాస్తవ విస్తీర్ణం ఎంతనేది నిర్ణయించి ఫెన్సింగ్ వేయాలని కోరారు. ఇప్పుడే నీళ్లన్నీ కిందకు వదిలేస్తే.. వేసవిలో భూగర్భజలాలు అడుగంటి బోర్లు ఎండిపోతాయని వాపోయారు.
- రాజేంద్రనగర్ మండలం బండ్లగూడ విలేజ్‌లోని పీ అండ్ టీ కాలనీలో అర ఎకరం పార్కు కబ్జాకు గురి అవుతోందని ఆకాలనీ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలోని గండిపేట మండలం గంధంగూడ గ్రామంలోని 3.28 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతోందని పలువురు ఫిర్యాదు చేశారు.
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మాచ బొల్లారం గ్రామంలోని ముతుకుల కుంట నీటి విస్తీర్ణం రోజు రోజుకూ పెరిగిపోతోందని.. 4.62 ఎకరాల చెరువు కాస్త 12 ఎకరాలు దాటిపోయిందని అక్కడి నివాసితులు వాపోయారు. తూములు బంద్ చేసి, అలుగును కూడా పెంచేశారంటూ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుమతి పొందిన లే ఔట్‌లు నీట మునుగుతున్నాయని వాపోయారు.

# పూసూరు వాగుపై వంతెన నిర్మించాలి

- గిరిజన సంఘం డిమాండ్

**వెంకటాపురం, సెప్టెంబర్ 8 (డిడి 9 వార్త):** వెంకటాపురం మండలంలోని సీతాపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి, వాగుపై వంతెన, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజీఎస్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు టిఏజీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇరప శీను తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతాపురం నుండి ఆలుబాక వరకు రహదారి, పూసూర్ వాగుపై వంతెన నిర్మాణానికి గతంలో రూ.3.59 లక్షలు ఆమోదమైనప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం తో ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని వ్యక్తమవుతోందన్నారు,పలుమార్లు అధికారులను కోరినా చర్యలు తీసుకోకపోవడంతో పేద గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతీ వర్షాకాలంలో వాగులు ఉప్పొంగడంతో సీతాపురం ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సి వస్తోందని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, అత్యవసర చికిత్స అవసరమయ్యే రోగులు ఆసుపత్రులకు చేరుకోవడం కష్టసాధ్యమవుతోందని వివరించారు. అదనంగా, గ్రామంలోని బావిలో బురద నీరు ఉండటంతో ప్రజలు అదే నీరును తాగి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి రోగాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువైందని చెప్పారు.సీతాపురం ప్రజల సమస్యలపై అధికారులు కనీస శ్రద్ధ చూపకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పూసూర్ వాగుపై వంతెన నిర్మాణం, రహదారి పనులు ప్రారంభించి, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.




# భద్రాద్రి కలెక్టరేట్ ముట్టడి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త )** భద్రాద్రి జిల్లా భద్రాచలంలో MRPS, VHPS, MMS, CPHPS నాయకులు భారీ సంఖ్యలో వృద్ధులు, వికలాంగులతో కలసి కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చేసిన హామీలను అమలు చేయకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు ప్రసంగిస్తూ, "ఎన్నికల సమయంలో వృద్ధులకు నెలకు 4 వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయలు పెన్షన్‌గా ఇస్తామని హామీ ఇచ్చినా, ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది. 22 నెలలు గడిచినా వృద్ధులు తలదాచుకునే స్థితి కోల్పోయి, రోడ్డుపై ధర్నా చేస్తుంటే కూడా ఈ హామీపై నోరు మెదపకపోవడం చాలా దురదృష్టకరం" అని విమర్శించారు. వారు హెచ్చరిస్తూ, "ఆసరా పెన్షన్ లబ్ధిదారుల లక్షలాది మంది, వారి కుటుంబ సభ్యులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారు. ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలి, లేకుంటే ప్రజల తీర్పుకు సిద్ధంగా ఉండాలి" అన్నారు.





# నిండు గోదావరిలో అవినీతి దండు

- పడవెక్కి మరి ఇసుక రీచ్ ల సర్వేలు
- ఇసుక మాఫియా తో చట్టా పట్టాల్
- అక్రమార్కుల బరితెగింపు చర్యలు
- అడ్డగోలు వ్యవహారానికి అధికారులు చేదోడువాదోడు
- వర్షాకాలంలో హడావుడి సర్వేలేంటి

**ములుగు జిల్లాలో ఇసుక మాఫియా ఏకచత్రాధిపత్యం సాగుతోంది. అవినీతి అధికారులను తమ చెప్పు చేతల్లో పెట్టుకుని అడ్డదారుల్లో ఇసుక రీచ్ లను కైవసం చేసుకునేందుకు వారు చేస్తున్న బరితెగింపు చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. పాలన వైఫల్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన ములుగు జిల్లాలో ఇసుక బకాసురుల పెత్తనం వెనక అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత మద్దతు ఉండడంతో ఇక్కడ మాఫియా ఇష్టా రాజంగానే అన్ని సాగిపోతున్నాయి. అక్రమార్కుల దొడ్డిదారి వ్యవహారాలకు అవినీతి అధికారులు సైతం తోడు కావడంతో ఏజెన్సీలో మాఫియా దందా అడ్డు అదుపు లేకుండా సాగిపోతుంది**

**డి డి 9 వార్త ములుగు :** నిండు గోదావరిలో దొంగల వేట మొదలైంది. ఇసుక రీచ్ లో సర్వేల పేరుతో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సోమవారం కొందరు అధికారులు కాంట్రాక్టర్లు పడవల పైన గోదావరి నదిలో ఇసుక సర్వేలు చేయడం విమర్శలకు తావిస్తుంది... నిన్న మొన్నటి వరకు భారీ వర్షాలతో గోదావరి నదికి వరద పోటెత్తింది ఇప్పటికీ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తూనే ఉంది అయినా సరే తాజాగా ఇసుక రీచ్ ల కోసం అధికారులు కాంట్రాక్టర్లు వర్షాలు సైతం లెక్క చేయకుండా ఉప్పొంగుతున్న గోదావరి మీద పడవ ప్రయాణం చేస్తూ సర్వేలు చేయడం వెనక అంతరిమిటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అసలు వర్షాకాలంలో ఇసుక రిచ్ లకు సంబంధించిన సర్వేలు నిషేధం. భారీ గోదావరిలో సరిహద్దులను ఎలా గుర్తిద్దామనుకొని కాంట్రాక్టర్లతో కలిసి అధికారులు పడవలపై సర్వే చేయడం ఏంటనే ప్రశ్నలు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి  ఇసుక అక్రమాలకు కే రాఫ్ అడ్రస్ గా మారిన ములుగు జిల్లాలో జరుగుతున్న ఇలాంటి బరితెగింపు చర్యల వల్ల జిల్లా పాలనాధికారి పని తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇంత హడావుడిగా గోదావరి నదిలో సర్వేలు చేయడం వెనక భారీగా ముడుపులు చేతులు మారాయని ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ములుగు జిల్లాలో తెలంగాణకు చెందిన ఒక కీలకమైన మంత్రి అనుచరుడు ఇసుక మాఫియాకు వెన్నుదన్నుగా ఉండడంతో ఇక్కడ నియమ నిబంధనలతో పని లేకుండానే ఇలాంటి సర్వేల తంతు జరుగుతూ ఉంటుందని ప్రచారం ఉంది. అధికార పార్టీకి చెందిన ఆ పెదమనిషి కాంట్రాక్టర్ వత్తాసు పలకడంతో జిల్లాలోని అధికార యంత్రాంగం సైతం ఇలాంటి దొడ్డిదారి వ్యవహారాల పట్ల అంటి ముట్టినట్లుగానే వ్యవహరిస్తున్నారు దీంతో ఇసుక మాఫియా తను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వర్షాకాలంలోనూ ఉప్పొంగుతున్న గోదావరి లోను ఇసుక రీచ్ ల సర్వేలు చేయించుకోవడం విశేషం.



వెంకటాపురం మండలంలోని సుబ్రహ్మణ్యపురం కాలనీ పాత్ర పురం కొత్త కాలనీ శ్రీరంగాపురం చొక్కాల తదితర ప్రాంతాల్లో  గోదావరి ఉన్న నూతన ఇసుక ర్యాంపుల కోసం అధికారులు కాంట్రాక్టర్లు కలిసి పడవల్లో ప్రయాణించి రిచ్ ల సర్వే చేయడం వెనక అధికార పార్టీ పెద్దలు ఉన్నట్లుగా ఆరోపణ వినిపిస్తున్నాయి



## కలెక్టర్ గారు ఇదేంది.. ఇలా ఎప్పుడూ చూడలే

జిల్లాలోని వెంకటాపురం మండలంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిండు గోదావరిలో ఇసుక రిచ్ ల సర్వే చేసిన వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.. గోదావరిలో మునిగిపోయి అసలు భూములే కనపడిన పరిస్థితి ఉంటే అక్కడ సర్వేలు ఎలా జరుగుతాయంటూ జనం ప్రశ్నిస్తున్నారు జిల్లాలో పాలనపై పట్టు లేకపోవడం వల్లే ఇసుక మాఫియా అడ్డగోలుగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి  నిండు గోదావరిలో ఇసుక రీచ్ లకు సంబంధించి జరిగిన సర్వే తంతుపై కలెక్టర్ ఆరా తీసి పూర్తిస్థాయి వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎందుకంటే సర్వేల వెనక భారీ భారీ ఎత్తున ముడుపుల వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

# రైతుల సమస్యల పరిష్కరిస్తాం

- ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం
- సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట



**భద్రాచలం, సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త )** ఏజెన్సీ ఏరియా పరిధిలోని గిరిజన రైతుల సమస్యలను త్వరితగతిన పరిష కరించ డానికి భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట సోమవారం ప్రతీ మండల రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గిరిజనుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, న్యాయసహాయంతో వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఆవిష్కరణను అనుసరించి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గిరిజన గ్రామాల రైతులు తమ సమస్యలు, అర్జీలు సమర్పించారు. గత వారంలో 9 గిరిజనులు భూ సంబంధ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, ఈ వారంలో ప్రజావాణి కార్యక్రమం అన్ని మండలాల్లో సజావుగా నడవటంతో 4 మంది గిరిజనులు మాత్రమే దరఖాస్తులు అందజేశారు. సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట మాట్లాడుతూ, "గిరిజనుల సమస్యలు న్యాయపరంగా వచ్చిన దరఖాస్తులు ఉంటే, తప్పనిసరుగా పరిష్కరించడానికి పూర్తి కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో రాజేంద్రనాథ్ మరియు వివిధ దరఖాస్తుదారులు పాల్గొన్నారు. ప్రజావాణి ద్వారా గిరిజన రైతుల సమస్యలను సమగ్రంగా పరిగణించి, త్వరిత పరిష్కారం సాధించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టంగా పన్నిన ప్రయత్నమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాస్తవానికి, ఈ కార్యక్రమం గిరిజనుల పరిష్కారాలు సమగ్రతతో ముందుకు తీసుకు వెళ్లబోతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ కృషి

**భద్రాచలం సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త )** గిరిజనుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించబడేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని, అలాగే అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన గిరిజన దర్బార్లో వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించి స్పందించిన ఆయన, పోడు భూముల సమస్యలు, విద్యుత్ సౌకర్యం, భూ సమస్యలు, జీవనోపాధి రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సహాయం, గురుకులాలలో ప్రవేశం, స్వయం ఉపాధి శిక్షణలు, రైతు బంధు లబ్ధులు, కొత్తగా చేపల సొసైటీలు ఏర్పాటు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అందాయని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవాటిని తక్షణం పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తానని రాహుల్ హామీ ఇచ్చారు. అన్ని అర్జీలను ప్రత్యేక రిజిస్టర్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసి, విడతలవారీగా సంక్షేమ పథకాలను సరఫరా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఎస్ఓ ఉదయ భాస్కర్, డిటిఆర్ఓ ఎఫ్.ఆర్. లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆది నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయతో పాటు వివిధ విభాగాల సిబ్బంది నరేందర్, ముత్తయ్య, భార్గవి, మోహన్, నాగేశ్వర రావు, ప్రసాద్, జోగారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కోసం గంటల తరబడి క్యూ

- స్పృహ తప్పి కింద పడిపోయిన రైతు
- రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త )** చర్ల మండలంలోని సత్యనారాయణ పురం ఎరువుల డిపోలో సోమవారం ఉదయం ఉద్విగ్న ఘటన జరిగింది. యూరియా కోసం తెల్లవారు జామున నుండే పెద్ద సంఖ్యలో రైతులు డిపో ముందు తరలివచ్చారు. ఎరువుల కొరత కారణంగా అందరూ గంటల తరబడి క్యూలలో నిలబడి తమ వంతు కోసం వేచి చూశారు. ఇదే సమయంలో తిప్పాపురం గ్రామానికి చెందిన రైతు సోమయ్య ఉదయం ఐదు గంటలకు క్యూలో నిలబడగా మధ్యాహ్నం 11:30 నిమిషాల



సమయంలో ఆకస్మికంగా స్పృహతప్పి కిందపడి పోయాడు.

### ఆసుపత్రికి తరలించిన తోటి రైతులు

సోమయ్య కిందపడటంతో అక్కడ ఆందోళన వాతావరణం నెలకొంది. వెంటనే స్పందించిన సహచర రైతులు అతన్ని దగ్గరలోని సత్యనారాయణపురం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రభవ చికిత్స అందించడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు.

### ప్రభుత్వంపై రైతుల ఆగ్రహం

ఈ ఘటనతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అత్యవసరమైన ఎరువుల కోసం ప్రభుత్వం ఎప్పటికీ ఇలాగే ఇబ్బందులు పెడుతూనే ఉంటే పంటలపై ఎలా దృష్టి పెట్టాలి? మాకు గౌరవప్రదంగా సరఫరా చేయాల్సింది పోయి గంటలతరబడి అలసట, అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల సరఫరాలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై స్పందించాలంటూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులను కోరారు ఒకవైపు వానల లోపం, మరోవైపు ఎరువుల కొరతతో వ్యవసాయం కష్టాల్లో ఉందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే మాటలతో మోసపోవద్దు

- నిలకడలేని నాయకుడి మాటలు నమ్మొద్దని తీవ్ర విమర్శ
- బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం , చర్ల సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త )** చర్ల మండలంలో రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ మారడమే కాక, ఈరోజు అనర్హత వేటు పడుతుం దన్న సందర్భంలో తాను ఇంకా BRS పార్టీలోనే ఉన్నానని టీవీ9 ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు లను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదమని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ లు అన్నారు.. ఈరోజు చర్ల గ్రామంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా



బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణలు మాట్లాడుతూ - "ఒక్క మాట నిలకడగా లేని నాయకుడి మాయ మాటలు నమ్మి గతంలో పార్టీ మార్చుకున్న వారు ఇప్పుడు క్షణమైనా ఆలోచించాలి. తల్లి లాంటి పార్టీని వెన్నుపోటు పొడిచి స్వప్రయోజనాల కోసం మారే నాయకుడు నిజమైన విశ్వసనీయుడు కాదు. అతని కోసం ప్రాణం పెట్టి పనిచేసిన కార్యకర్తలను అయోమయంలోకి నెట్టడం తగదు," అని విమర్శించారు. చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కోకన్వీనర్ ఐనవోలు పవన్ కూడా హెచ్చరిస్తూ - "మీరు నిజంగానే బిఆర్ఎస్ పార్టీలో ఉంటే మా పార్టీ ఆఫీస్ కి వచ్చి కండువా వేసుకుని చేరండి. లేనిపక్షంలో ప్రజలను, కార్యకర్తలను అయోమయంలోకి నెట్టొద్దు. ఏదో ఒక పార్టీని నమ్ముకుని స్పష్టంగా పనిచేయండి" అని సూచించారు. ఈ సమావేశంలో మండల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోడుభూములను వారికే అప్పగించాలి

- న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పీఓ కు వినతిపత్రం

**చర్ల, సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త )** చర్ల మండలం మామిడి గూడెం గ్రామంలో 62, 65/A సర్వే నెంబర్ గల పోడుభూములను 1995 నుండి సాగు చేస్తున్న గిరిజన, ఆదివాసుల హక్కులను గుర్తించి, ఆ భూములను వారికే అప్పగించాలని CPI(ML) న్యూడెమోక్రసీ పార్టీ మాజీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ఐటీడీఏ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. గత 20 రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు తమ సమాచారమేమీ లేకుండా 7 మంది మహిళలను దౌర్జన్యంగా గిరిజన బస్తీలో నుండి పోలీసులు అరెస్ట్ చేసి, బెదిరించి, వారిపై పలు అక్రమ కేసులు పెట్టి జైలు సిమెంట్‌మెంట్‌కు గురి చేశారని ఆరోపించారు. CPI(ML) మార్క్సిస్టు నాయకులు వేడుకుంటూ తమ డిమాండ్ ప్రకారం వారిని తక్షణమే విడుదల చేయాలని, ఉపరితల కేసులను తీయాలని కోరారు. పార్టీ నాయకుల ప్రకారం, ఈ భూములలో కొంతమందికి ఆర్ ఓఎఫ్, ఆర్ఎఫ్ పట్టాలు అందినప్పటికీ, పట్టాలు రానివారి



భూముల్లో ఫారెస్ట్ అధికారులు అక్రమంగా ఆక్రమణ చేసి, ప్లాంటేషన్ల ఆదేశాలు తీసుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూలులు, అటవీ హక్కుల చట్టం, 1/70 యాక్ట్, మరియు PESA చట్టం ప్రకారం ఈ పోడు భూములపై గిరిజన ఆదివాసుల హక్కులను గుర్తించి, పట్టాలివ్వాలని, అక్రమ కేసు లు తీయాలని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ వారు పేర్కొన్న ప్రయత్నాలకు వారం రోజుల్లో సరైన పరిష్కారం లేకపోతే ఐటీడీఏ ఆఫీసు ముందు కఠిన ఉద్యమాలు చేపట్టే వారమని ముసలి సతీష్ హెచ్చరించారు. ఈ ఉద్యమంలో తెల్లం పెంటమ్మ, తెల్లం రామకృష్ణ, బొర్రం సరోజిని, తెల్లం సాయమ్మ, తెల్లం లక్ష్మయ్య, చల్లం భీమయ్య, కారం నాగరత్నం, తెల్లం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ ఓటర్లు బిఆర్ఎస్ వైపు

- శేరిలింగంపల్లి రవి యాదవ్ అద్వర్యం లో భారీ చేరికలు



**శేరిలింగంపల్, సెప్టెంబర్9, (డిడి9 వార్త)** నియోజకవర్గంలో సోమవారం రవి యాదవ్ అద్వర్యంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకుల సూచనలతో, కాంగ్రెస్ మరియు బీజేపీ నుండి వచ్చిన పెద్ద సంఖ్యలో ఓటర్లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ massive చేరికలు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శక్తిని మరింత పెంచే చారిత్రక సందర్భంగా నమోదు అయ్యాయి. రవి యాదవ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దిశాహీనంగా నడిపిస్తోంది. ప్రతి రంగంలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించింది. ప్రజలు ఇప్పుడు మళ్లీ బిఆర్ఎస్ అవసరం అని అర్థం చేసుకున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేరిన కొత్త సభ్యులకు బిఆర్ఎస్ విజయవంతమైన పాలనను వివరించే పుస్తకాలను పంపిణీ చేశారు. ఇందులో: 24/7 విద్యుత్ సరఫరా, కల్యాణ లక్ష్మి, మహిళలకు 50% రిజర్వేషన్, దలిత బంధు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, తెలంగాణకు దేశంలో 1వ ర్యాంక్ వంటి ముఖ్య పథకాలు వివరించబడ్డాయి. కార్యక్రమం ముగిసేటప్పుడు రవి యాదవ్ సభ్యులను ప్రేరేపిస్తూ చెప్పారు, "మీరు ఇప్పుడు సరైన పార్టీలో చేరారు. బిఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రజల హక్కులను కాపాడగలదు. కేసీఆర్, కేటీఆర్ నేతృత్వంలో మళ్లీ తెలంగాణను గొప్ప దశకు తీసుకెళ్లగలం" అని. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఎన్. రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, స్వామినాథ్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, పవన్, వడ్డే శ్రీనివాస్, ప్రేమ్, శంకర్, మున్నా, సూర్య, అరుణ్, మంజుల, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బేతేనియ ప్రార్థన మందిరం ఘనంగా 25వ వార్షిక మహోత్సవం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్8, (డిడి9 వార్త):** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కమ్యూనిటీ హాల్‌లో బేతేనియ ప్రార్థన మందిరం వారి 25వ వార్షిక మహోత్సవం ఘనంగా జరగింది. ఈ ప్రత్యేక వేడుకకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హాజరయ్యారు. కార్యక్రమంలో కేక్ కట్ చేయడం ద్వారా సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రసంగిస్తూ, బేతేనియ ప్రార్థన మందిరం 25 ఏళ్ల విశిష్ట ప్రయాణం అభినందనీయమని, సమాజంలో స్ఫూర్తిదాయకమైన సేవలు అందిస్తున్న సంఘ సభ్యులకు, ముఖ్యంగా యువతకు తన ఆశీస్సులు తెలియజేశారు. ఈ వేడుకలో రె. వ. ఎ. ఇ. సీయోను రాజు, ప్రసంగీకులు జీ. సమయేలు, పాస్టర్ ఆర్. పి. దాస్, బ్రదర్ రాయుడు కిరణ్ అండ్ టీం, నిఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. 25 సంవత్సరాల సేవా ప్రస్థానం గమనార్హమని, భవిష్యత్తులో మరింత ఆధ్యాత్మిక శ్రేయస్సు మరియు సామాజిక సేవలతో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ మహోత్సవం, స్థానిక సమాజానికి ఆధ్యాత్మిక ఉత్సాహం మరియు సంఘ సేవలలోని స్ఫూర్తిని మరింత పెంపొందించే ఒక ముఖ్య సంఘటనగా నిలిచింది.

## ప్రశాంతత వాతావరణంలో నిమజ్జనాలు పూర్తి

- సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట

**భద్రాచలం, సెప్టెంబర్ 08 ( డిడి 9 వార్త)** తొమ్మిది రోజులపాటు జరిగిన వినాయక నవరాత్రుల అనంతరం భద్రాచలంలోని గోదావరిలో విగ్రహాల నిమజ్జనం ఉత్సాహంగా కొనసాగుతోంది. వివిధ జిల్లాలే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. నేటితో నిమజ్జన కార్యక్రమం పూర్తవుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట తెలిపారు. సోమవారం ఆయన గోదావరిలో నిమజ్జనం జరుగుతున్న కరకట్ట ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



20 అడుగులకుపైగా ఉన్న భారీ విగ్రహాల నిమజ్జన సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా విగ్రహాలను క్రేన్ల సహాయంతో జాగ్రత్తగా గోదావరిలో నిమజ్జనం చేయాలని సూచించారు. నిమజ్జనం సమయంలో భక్తులు, వీక్షకులు విగ్రహాల సమీపంలో ఉండరాదని సబ్ కలెక్టర్ హెచ్చరించారు. వినాయక భక్తమండలి సభ్యులు అధికారులు ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించి అతి భారీ వినాయక ప్రతిమలను సురక్షితంగా నిమజ్జనం చేసే విధంగా అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులు, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సహకారంతో ఇప్పటివరకు నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగుతుందని ఆయన తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓ చైతన్య, ఇరిగేషన్ డిఇ మధు, ఏఈ వెంకటేశం, ఎస్సై వెంకట పుల్లయ్య, జిపిఈఓ శ్రీనివాస్, ఎన్‌డిఆర్ఎఫ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొన్న ద్విచక్ర వాహనం.. యువకునికి తీవ్ర గాయాలు



**వాజేడు, సెప్టెంబర్ 8 (డిడి 9 వార్త):** జేడు మండల పరిధిలో జాతీయ రహదారి-163పై సోమవారం ఉదయం ఓ వ్యక్తి లారీని ఢీకొనడంతో వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వాజేడు మండల పరిధి లోని టేకుల గూడెం సమీపంలో పావురాల వాగు వద్ద చంద్రుపట్ల గ్రామానికి చెందిన పాయల రాంబాబు ద్విచక్రవాహనంపై వస్తుండగా అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన రాంబాబును హుటాహుటిన ఏటూరు నాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో వరంగల్ తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం



## జూబ్లీహిల్స్ గెలుపు కోసం కాంగ్రెస్ రెడీ!

- ముందుండి జెండా పట్టేది బండి రమేష్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్9 (డిడి9 వార్త):** కాంగ్రెస్ పార్టీ నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని, జూబ్లీహిల్స్ గెలుపు కోసం కాంగ్రెస్ సిద్ధమైంది, పార్టీ విజయానికి కృషి చేయడంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్పల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముందుండి నడిపిస్తున్నారు. మవారం గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమక్షంలో, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ - పార్టీ అధిష్టానం ప్రకటించిన జై భీమ్ - జై బాపు - జై సంవిధాన్, ఓట్ చోర్ ఒంటి కార్యక్రమాలను స్థానిక ప్రజలతో కలిసి విజయవంతంగా నిర్వహించాం. నియోజకవర్గ సమస్యలను నిరంతరం ప్రస్తావిస్తూ, జనాభా ప్రాతిపదికన పదవులు, నిధులు కేటాయించాలని కోరుతున్నాం" అని తెలిపారు. అదేవిధంగా, "మన నియోజకవర్గానికి కనీసం నాలుగైదు డైరెక్టర్ పదవులు రావాల్సిందే. ఇది ప్రజల ఆవశ్యకత" అని ఆయన స్పష్టం చేశారు. తదుపరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బండి రమేష్ హామీ ఇచ్చారు.

## భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**మంగపేట, సెప్టెంబర్ 08 (డిడి9 వార్త)** ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విచ్చేసి కార్యక్రమనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ భూక్య జంపన్న ఎటునాగారం మండల కేంద్రంలో భూక్య జంపన్న నిరుద్యోగ యువతి యువకుల కోసం మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు సుమారు 200 మ మంది యువతీ యువకులు వరకు పాల్గొనడం జరిగింది అందులో 80 మంది సెలెక్ట్ అవ్వడం జరిగింది వారికి ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది 120 మందికి సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులను వివిధ కంపెనీలకు రిఫర్ చేయడం జరుగుతుంది అని వారు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ టౌన్ అధ్యక్షులు కాజా పాషా ఎస్.కె కుర్బాన్ అలీ కన్నాయి గూడెం మండలం అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణయ్య తాడూరి రఘు దిడ్డి మోహన్ రావు చిన్ని కృష్ణ వావిలాల రామ నర్సయ్య ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య నుశెట్టిరమేష్ యలవర్తి శ్రీనివాసరావు చిట్టి మల్ల సమ్మయ్య మెరుగు వెంకటేశ్వర్లు యాసం హరీష్ బిసా సాంబయ్య కుమ్మరి చంద్రబాబు గండేపల్లి నరసయ్య దేపాక శ్రీరామ్ కోడెం బిక్షపతి పోగు నాగేష్ గుండారపు రాజు ఖలీల్ ఏంపెల్లి రాజు రాజబాబు వావిలాల ముత్తయ్య ఏటూరు నగరం సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి భోజరావు బాదావత్ రాజకుమార్ పడిదెలా మహేందర్ మందపల్లి సాగర్ కట్కూరి రాఖి నయనారపు కేశవులు దేపాక సాగర్ ఈ కార్యక్రమంలో పలు కంపెనీల హెచ్ఆర్వోలు జాబ్ మేళాకు వచ్చిన యువతి యువకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# కవితపై అవాకులు ఆపకపోతే భౌతిక దాడులు తప్పవు

- శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (డిడి 9 వార్త):** జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ సోమవారం మీడియా సమావేశం జాగృతి కార్యాలయంలో నిర్వహించారు.వి.ప్రకాశ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. జాగృతి కార్యాలయంలో జరిగిన సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, వి.ప్రకాశ్ దుర్మార్గంగా మాట్లాడారని, ఆడబిడ్డపై వ్యక్తిగత విమర్శలు చేసే స్థాయికి దిగజారడం అంగీకారయోగ్యం కాదని ఆయన హెచ్చరించారు. "కవిత లేవనెత్తిన అంశాలపై మాట్లాడే దమ్ము లేక, వ్యక్తిగత స్థాయికి దిగజారావు. నీ వెనుక ఎవరి ప్రోత్సాహం ఉందో స్పష్టం చేయాలి. కేసీఆర్ గారిపై అవినీతి ఆరోపణలపై స్పందించలేక, కవిత గ పేరు ప్రస్తావిస్తే ఫ్రస్ట్రేషన్‌తో అవాకులు పేలుతున్నావు" అని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. హరీశ్ రావు, ఇతరుల పేర్లు బయటకు వస్తే నీ బండారం బహిర్గతమవుతుందని భయంతోనే కవిత పేరు వినగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నావని ఆయన విమర్శించారు. వాటర్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్‌లోనూ, కాళేశ్వరం ప్రాజెక్టులోనూ నీకు వాటా ఉందని ఆరోపించారు. మున్నూరు కాపు సంఘంలో విభేదాలు రేకెత్తించడం, అభ్యుదయవాది మారోజు వీరన్నపై కుట్ర, చంద్రబాబు, ఇతర



పార్టీలతో కుమ్మక్కు అవ్వడం, క్వాంటమ్-అమ్వే పేరుతో మోసాలు జరపడం వంటి అంశాలను శ్రీకాంత్ గౌడ్ ప్రస్తావించారు. "మేధావి అనే ముసుగు వేసుకొని కవిత పై ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. వ్యక్తిగత విమర్శలు కొనసాగితే భౌతిక దాడులు తప్పవు. గుంజి చెప్పులతో కొడతాం" అని ఆయన కఠిన హెచ్చరిక జారీ చేశారు. ఈ సందర్భంగా రామన్న పేరు ప్రస్తావిస్తూ, "మీ తోబుట్టువు పై ఇలాంటి అవాకులు పేలితే మీరు నోరు మెదపకపోవడం విచారకరం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం మీద, జాగృతి నేతలు వి.ప్రకాశ్‌ను "ఖబడ్దార్" అంటూ గట్టి హెచ్చరికలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తా

- కమలాపురం గ్రామ కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పోలసాని సరళ రాణి



**మంగపేట, సెప్టెంబర్ 08(డిడి9 వార్త ):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కమలాపురం మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన పోలసాని సరళ రాణి అన్నారు. ఈ సందర్భంగా సరళ రాణి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న మంత్రి సీతక్కకు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని సరళ రాణి అన్నారు. జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు

# జూబ్లీహిల్స్ గెలుపే లక్ష్యం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి ,సెప్టెంబర్9,(డిడి9 వార్త):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎర్రగడ్డ సంషేర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి. కేసీఆర్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేయాలి. మరోవైపు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధ్వంసాన్ని స్పష్టంగా వివరించాలి" అని సూచించారు. ఆయన మరింతగా మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో కేసీఆర్ అందించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ప్రతి పండుగకు ప్రోత్సాహకాలు - ఇవన్నీ ప్రజల మదిలో నిలిచిపోయే పథకాలు. అబద్ధాలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు చెప్పిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఈ విషయాలను ప్రతి ఇంటికీ చేరవేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరీ శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్, షరీఫ్ బాయ్, KPHB డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడుతే అరెస్టులు దుర్మార్గం

- జాతీయ మాల మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య

**మంగపేట సెప్టెంబర్ 08(డిడి9 వార్త)** జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన ముట్టడికి జాతీయ మాల మహానాడు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి బయలుదేరిన జాతీయ మాల మహానాడు నాయకులను మంగపేట పోలీసులు ఉదయమే ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం అత్యంత దారుణ మని చిట్టిమల్ల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి జీవో నంబర్ 99 సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి 16 ప్యాంటు తగ్గించాలి మాల విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మాలలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి అడ్డుకున్నా కూడా రాబోయే రోజుల్లో ఈ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్తారని చిట్టిమల్ల సమ్మయ్య హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో అనేకమంది మాల సోదరులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించి ఆపినంత మాత్రాన ఈ ఉద్యమం ఆగదని మళ్లీ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఉద్యమించి ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ముందస్తు అరెస్టు అయినా వారిలో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్,జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబా ,మండల అధ్య క్షులు మంచాల నాగేంద్ర కుమార్,జిల్లా నాయకులు కర్రీ శ్రీను,బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరాజు, ఉన్నారు.




## సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**భద్రాచలం సెప్టెంబర్ 8 ( డిడి 9 వార్త ):** చంద్రగ్రహణం ముగిసిన నేపథ్యంలో భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ తలుపులు సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు అర్చకులు తెరిచారు. పవిత్ర గోదావరి జలాన్ని తీర్థ బిందెతో ఆలయంలోకి తీసుకువచ్చి శుద్ధి నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయంలో సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి మూల మూర్తులకు అభిషేకం చేశారు. తరువాత ఆలయంలోని ఇతర దేవతామూర్తులకు కూడ విస్తృతంగా అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక హోమం, సంప్రోక్షణ జరిపి స్వామివారికి మహానివేదన సమర్పించారు. ఉదయం 7:30 గంటల నుంచి భక్తుల దర్శనాలకు అనుమతి కల్పించారు. సోమవారం సందర్భంగా ఆలయంలోని సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారు, ఉపాలయంలో శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారు, శ్రీ ఆంజనేయ స్వామి వారు ముత్యాల వస్త్రాలతో ముత్తంగి అలంకరణలో భక్తులకు అభయ దర్శనం ఇస్తున్నారు.

